వికలాంగులకోసం ఏమీ చేయలేదని పార్లమెంటు సమావేశాలలో విధిగా ఆయిదు శాతం ఉద్యోగాలను రిజర్వుచేయాలని చట్టం చేయవలసిందిగా సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరచాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 27

జనగాం తాలూకాలోని పెలెంద గ్రామానికి చెందిన మహ్మాద్ సుందరాజ్, పి. మనోహర్ విజయకుమార్, రామాచారి, శంకరాజు విశ్వనాథ్, బి రాములు, గొల్ల గట్టయ్య, గొల్ల మల్లయ్య, పట్టెర రామస్వామి అనే వ్యక్తులను అర్ధరాత్రి గ్రామ వాస్తవ్యుడు గిరికా మనోహర్‌ను కేసిరెడిపల్లి నివాసి కాంతిదాసును మార్చి 1వ తేదీన పోలీసులు అరెస్టు చేసినట్టు ఆంధ్రప్రదేశ్ హరిజన సంఘం సమావేశ కార్యదర్శి శ్రీ పి నాగేశ్వర్రావు ఒక పకటనలో తెలియజేశారు.

వీరిని మార్చి 30వ తేదీ వరకు నిర్బంధులు పోలీస్ స్టేషన్‌లో ఉంచి తల్లదారి జనగాం పోలీసు స్టేషన్‌కు తీసుకు పోయారనీ, ఆ తరువాత హైదరాబాదు తీసుకు వచ్చారని ఆయన తెలియజేశారు.

పసుతం వీరు ఎక్కడ ఉన్నదీ తెలియదని వీరి తాత తెలియక వీరి బంధువులు దయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

కోర్టులో హాజరు పరచకుండా అరెస్టు చేసిన వ్యక్తులను ఈ విధంగా పోలీసుల కస్టడీలో ఉంచడం చట్టవిరుద్ధ చర్యఅని వీరిని తక్షణం కోర్టులో హాజరుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్యయోధుడు కొల్లిపర సూరయ్య చౌధరి కాలధర్మం

(ఆంధ్రభూమి పతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 27

స్వాతంత్ర్యసమరయోధుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ కొల్లిపర సూరయ్య చౌధరి మొన్నటి రాత్రి కిలేశ్వరపురంలో మరణించారు. ఆయన వయసు 76 సంవత్సరాలు.

'సాహితి' అనే పత్రికకు సంపాదకుడుగా పనిచేసిన శ్రీ చౌధరికి తెనాలి నివాసి నారాయణ తాను రచించిన 'నవరసాలు' పుస్తకాన్ని అంకితమిచ్చారు.

కృష్ణాజిల్లా అధ్యక్షులుగా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా ఆయన కొంతకాలం పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని దాదాపు పది సంవత్సరాలపాటు జైలుశిక్షను అనుభవించారు.

విమల్ చీరలలో పెండ్లికుమార్తెలు మరింత అందంగా అగుపిస్తారు.

VIMAL
A RELIANCE PRODUCT

ప్రత్యేక షోరూం దర్శించండి

జూలూరి వీరేశలింగం

ఎంటర్‌ప్రైసెస్
జూలూరి మెన్షన్ జనరల్ బజార్ సికిందరాబాదు
ఫోన్: 72310

సింగర్ కుట్టు మెషీన్ కొనేందుకు సులువైన మార్గాన్ని సమకూరుస్తోంది.

ఇప్పుడు మెరిట్ కుట్టు మెషీన్ కొనేందుకు

రూ.60/- మాత్రమే చెల్లించండి

త్వరపడండి! ఈ సదుపాయం కొద్ది కాలానికే పరిమితం. మీకు సమీపాన గల సింగర్ షాపును దగ్గరలోగల సింగర్ షాపుకు వెళ్ళి తీసుకోవడమనేదే మీరు చేయవలసింది.

మిగిలిన సొమ్ము సులభ వాయిదాలలో చెల్లించవచ్చు

ప్రపంచానికే మేము కుట్టు పని నేర్పాము. నైపుణ్యం లోకవిదితమే.

సింగర్

సింగర్ సూయింగ్ మెషీన్ కం., సింగర్ బిల్డింగ్, 201, డి.ఎన్. రోడ్, బొంబాయి 400 001
సింగర్ కంపెనీలకు క్రెడిట్స్

CHAITRA-SM-92 TEL

అతి నమ్మకమైన డీసల్ జెనరేటరు కావలసినవారు ఆశించేది

ప్యారీ జెన్‌లైట్

ఎందుకంటే

- మీకు ఏములను ఆదాచేయడానికి అవసరమగు విద్యుత్శక్తిని నిరంతరాయంగా అందించి నిర్మలియత్వ కలుగజేసి మీ అవసరాలకు తగ్గ పరిష్కారాలను పెట్టుబడి పొందుతారు.
- దీని ప్రత్యేకమైన కిర్లోస్కర్ ఆల్టరు నేటరు మరియు కంట్రోల్ పానెల్ మాత్రమే ఉపయోగించబడ్డాయి. నిష్ణాత ఎంకమాత్రం నష్టపరచదు.
- ప్యారీవారికి ఈ రంగంలో దశాబ్దాలపాటు అనుభవము ఉంది.

అందువల్లనే ప్రతి జెన్‌లైట్ పూర్తిగా నమ్మకమైనది నిత్యమైన శక్తితో మరియు కూలిపడి కాగా ఇండియాలో ఎక్కడైనా సరే అమ్మకమైన తరువాత ఉత్తమ సేవ సర్వీసు సౌకర్యముతో కూడినది.

PARRY GENLITE

సామర్థ్యతలలో 1 KVA నుండి 200 KVA వరకు

ప్యారీ & కో. లిమిటెడ్

మద్రాసు : కలకత్తా : బొంబాయి : ఢిల్లీ

రాష్ట్ర ప్రతిపత్తిని పొందిన సిక్కిమ్ ప్రజలకు ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (పి. టి. ఐ)

భారతదేశంలో నిన్నటి నుండి 22 వ రాష్ట్రంగా రూపొందించిన సిక్కిం ప్రజలకు ప్రధాని ఇందిరాగాంధీ తమ అభినందనలు తెలియ చేశారు

రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటు ఆమోదించిన తరువాత ఆత్మగౌరవమైన సమయాన్ని పురస్కరించుకొని ప్రధానిఇందిరా గాంధీ సిక్కిం ముఖ్యమంత్రి కాజీలెందుప్ దోర్జీకి పంపిన లేఖలో సిక్కిం మన జాతీయ కృషిలో విశిష్టమైన భాగాన్ని పంచుకొనగలదని ఆశించారు.

రాజ్యాంగ సవరణ బిల్లును రాష్ట్రపతి సభలు ధృవీకరించడం పూర్తయింది. రాష్ట్రపతి ఆమోదాన్ని తెలిపిన పిదప ఈ నెల 26 నుండే ఈ బిల్లు అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారని ప్రధాని ఆ లేఖలో సిక్కిం ముఖ్యమంత్రికి తెలియచేసారు.

భారతదేశం 1947 స్వాతంత్ర్యాన్ని పొందినప్పటి నుండి సిక్కిం ప్రజలు భారత దేశంలో లీనంకావాలని కాంక్షిస్తున్నారని ఈ నెల 10వ తేదీన సిక్కిం విధాననభ తీసుకున్న నిర్ణయం వారి ఆకాంక్షను ప్రతిబింబిస్తున్నదని కాజీదేశిన ప్రకటనను ప్రధాని తులేఖలో ప్రస్తావిస్తూ సిక్కిం ప్రజల కోర్కె పూర్తిఅయినందుకు భారతీయ పత్రికా పార్టీస్తున్నదని పార్లమెంటు ఉభయసభలలో రాజ్యాంగ సవరణ బిల్లుకు లభించిన మద్దతును దీనికి సాక్ష్యంగా తీసుకోవచ్చని అన్నారు. సిక్కిం ప్రజలు కూడా ఈబిల్లుపై తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు సిక్కిం ప్రజల ఆర్థిక సాంఘికాభివృద్ధికి భారత ప్రభుత్వం తగు సహాయాన్ని ఇవ్వగలదని మిగతా దేశంతో సమంగా సిక్కిం అభివృద్ధి చెందగలదని ఆమె ఆ లేఖలో తెలియ చేశారు.

తెలంగాణా స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయము, నర్సాపూర్ రోడ్ హోస్టల్ వాసనగర్, హైదరాబాద్-37

కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు ప్రకటన

(కంపెనీల క్రింద రిజిస్ట్రేషన్ 640-బి ప్రకారం)

కేంద్ర ప్రభుత్వ ఆమోదానికై క్రింది తీర్మానము పంపబడుచున్నదని ఇందు మూలంగా ప్రకటించడమైనది.

1. 5-1-1971 నుండి 30-9-1971 తేదీ వరకు గడువుకు కంపెనీ డైరెక్టరు శ్రీ ఎస్. కె. గుప్తాస్వామిచే చరించబడిన కొన్ని బత్తులకు కంపెనీ తిరిగి చెల్లించుటకు ఆమోదానికై 1956 సంవత్సరపు కంపెనీల చట్టం సెక్షన్ 310 ప్రకారం పారా నెం. 26లో దరఖాస్తు.
2. 5-1-1971 తరువాత 5 సంవత్సరాల గడువుకు సాలుకు రు. 30,000/-లకు మించకుండా సర్వశ్రీ ఈశ్వర్‌లాల్ పట్వారీ మరియు రాంగోపాల్ పట్వారీ కంపెనీ డైరెక్టర్లకు కంపెనీచే చరించబడిన కొన్ని బత్తులద్వారా కనీస వేతనాన్ని చెల్లించుటకు ఆమోదానికై కంపెనీలచట్టం సెక్షన్ 198(4)/309(3) ప్రకారం పారా నెం. 26 నిలో పంపబడిన దరఖాస్తు.

బోర్డువారి ఉత్తర్వు ప్రకారం
తెలంగాణా స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్
సం/- రాంగోపాల్ పట్వారి
డైరెక్టరు

హైదరాబాద్ ఏప్రిల్ 21, 1975

హక్కర్ సమర్థన

(1వ పేజీ తరువాయి)

నిరంతరంగా సమాజం కొనసాగడానికి తోడ్పడాలని హక్కర్ అన్నారు.

న్యాయవాదులు జీవన ఉత్పత్తిని అవగాహన చేసుకోవాలని కోరుతూ పేదల డబ్బు చేసుకొనేప్పుడు ఆ డబ్బును సురక్షితంగా వినియోగించే విషయం కూడా ఆలోచించాలని హక్కర్ చలో కిగా అన్నారు.

మనది చరిత్రంతో నిండుకున్న దేశమని మనసంచులు పాతిపడిన వ్యవస్థను తిరిగి మారుతున్నదని సార్వభౌమాధికారాన్ని స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనే విధంగా మనం అలవరుచుకొని తిరిగే విధంగా భారతీయ సమాజం మారాలని హక్కర్ అన్నారు.

భారత దేశం భవిష్యత్తును సగర్వంగా ఎదుర్కోవాలంటే వ్యవసాయ ఉత్పత్తులను అత్యధికంగా పెంచాలని దేశ అవసరాలను పూరి చేసుకోవడానికి కాకుండా విదేశాలకు ఎగుమతి చేయాలని హక్కర్ అన్నారు వ్యవసాయ సమస్యలు గామీణ పునర్నిర్మాణం మన దేశం ఎదుర్కొనే ప్రధాన సమస్యలని ఈ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు.

హరిజన, గిరిజన అభివృద్ధి పథకాలకు అధిక ప్రాముఖ్యం

సాంఘిక ఆర్థిక పరిస్థితులలో మార్పునకై కృషి జరగాలని బ్రహ్మానందరెడ్డి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (పి టి ఐ)

దేశంలోని హరిజన, గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వారికి లభించకుండా అడ్డుగిలే పరిస్థితుల నిర్మూలనకు రాష్ట్రాలు అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వాలని కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

వేరొక్కరు వెనుకబడినవర్గాల సంక్షేమంపై రాష్ట్రాల మంత్రుల సమావేశం ప్రారంభమైన సందర్భంగా పంపిన సందేశంలో ఆయన పై సూచన చేశారు. హరిజనులు గిరిజనులపై వివిధ చర్యలకు కొనసాగుతూనే రాష్ట్రాల శాంతిభద్రతల పర్యవేక్షణ యంత్రాంగం ఆ పనుతంగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

ఈ విషయంలో రెండు రకాలైన చర్యలు అవసరమని ఆయన అన్నారు హరిజన గిరిజనులకు కేటాయించిన భూములను వారికి స్వాధీనమయ్యేట్టు చేయడంలోనూ, ఎక్కువ అటవీశాఖ విభాగాలలోనూ, వారి రుణాల భారాన్ని తగ్గించడంలోనూ శ్రద్ధవహించడం కాకుండా సర్వజనీన రీతులలో హరిజన గిరిజనులపై దౌష్ట్యానికి అవకాశంఇస్తున్న ఆర్థిక సాంఘిక పరిస్థితులను ఎదుర్కొనడం రెండవ చర్య అన్నారాయన.

సాంఘిక-ఆర్థిక రంగాలలో సమగ్రమైన రీతిలో పరివర్తన సౌకర్యం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం ముఖ్యమైన సమస్యగా ఉన్నదని రాష్ట్రాల మంత్రుల సమావేశంలో దేశిన సూచనలో ఆయన ఏకీభవించారు. ఈ విషయంలో వర్తమాన సత్వరంలోనే రాష్ట్రాలు తీసుకోవలసిన ముఖ్యమైన చర్యలు రెండున్నాయనిఆయన అన్నారు. గిరిజన ప్రాంతాలలో పారదుకాణాల నిర్వహణను కంట్రాక్టర్లకు ఇవ్వడాన్ని రద్దు చేయడం ఒకటి హరిజన గిరిజనులకు భూములు ఇవ్వడి విషయాలలో చట్టాలలోని లోపాలను తొలగించడం రెండవది అని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో హరిజన గిరిజన అభివృద్ధి పథకాల అధికారులను నియమించడంలో ముఖ్యమంత్రులు పరిశీలన శ్రద్ధ తీసుకోవాలనీ ఆ అధికారులు మిగతా అభివృద్ధి శాఖలతో సమాంతర అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ హరిజన గిరిజనులకు మార్గదర్శకత్వంగా ఉండేటట్లు చూడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ఈ సభ సిఫార్సులు అమలును గురించి జూలై నెలలో పునర్విమర్శ చేస్తారు.

సికిందరాబాద్ యువజన సమాఖ్య ప్రథమ మహాసభ

సికిందరాబాద్, ఏప్రిల్ 27

సికిందరాబాద్ యువజన సమాఖ్య ప్రథమ మహాసభ నేడు ఇక్కడ జరిగినది దాదాపు 65 మంది ప్రతినిధులు పాల్గొన్నారు శ్రీయుతులు మల్లయ్య, డి. నర్సింగరావు, మోహన్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

శ్రీ ఎ. జయ ప్రకాశ్ స్వాగతంచెప్పారు. యువజన సమాఖ్య నగరశాఖ కన్వీనర్ శ్రీ కె. రామిరెడ్డి, పి ఐ టి యు నాయకుడు శ్రీ లక్ష్మీదాస్ శ్రీయుతులు వి రాజయ్య, డి జి సి సింహాచారి, జమీర్, దేశరథ్, లోకేశ్వర్, అంబాదాస్ తదితరులు మాట్లాడారు.

శ్రీ రావాల్ జి వందిన సమర్పణతో ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

శ్రీయుతులు మల్లయ్య (అధ్యక్షుడు) మోహన్ (ఉపాధ్యక్షుడు) రాజయ్య కార్యదర్శి నర్సింగరావు సహాయ కార్యదర్శి) లింగాజీ (కోశాధికారి)

ఐదువేలమంది సహపంక్తి భోజనాలు

మిహాపావా, ఏప్రిల్ 27 (పి.టి.ఐ)

అస్పృశ్యత నివారణ ఉద్యమంలో భాగంగా ఐదువేలమంది హరిజనులు, సవర్ణులు సహపంక్తి భోజనాలలో పాల్గొన్నారు

ఈ సహపంక్తి భోజనాలలో పాల్గొన్నవారిలో గుజరాత్ గవర్నర్ శ్రీ కె. విశ్వనాథన్, మంత్రివర్గం సభ్యులు, అధికార అనధికార ప్రముఖులు ఉన్నారు.

ఈ విందులో హరిజనుల వంటకాలను వడ్డించారు.

నగరంలో 28 వేలు విలువ చేసే కల్తీ నూనె స్వాధీనం

సికిందరాబాద్, ఏప్రిల్ 27

నిజాం విభాగం అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. జాకోబ్ ఈ నెల 26వ తేదీన అహ్మదీనగర్ కివన్‌గంజ్ పాంతాలోని నూనె దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు

ఆహార కల్తీ నిరోధక శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. పాండు రంగం కూడా ఈ సందర్భంలో ఉండిన వెంట ఉన్నారు.

అమ్మడం నూనె కల్తీ జరిగిందనే అనుమానంపై 28 వేల రూపాయల విలువ చేసే ఇనుమనూనెను వీరు స్వాధీనం చేసుకొన్నారు.

ఒక్కనెలలో ఆరు నౌకల కొనుగోలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 27

ఈ సంవత్సరం మార్చినెలలో మొత్తం 107041 టన్నుల బరువుగల ఆరునౌకల సేకరణ జరిగింది వీటిలో మన నౌకల సంఖ్య 3024 కు పెరిగింది. వీటి మొత్తం బరువు 39,29,3512 టన్నులు కొత్తగా కొన్న ఆరు నౌకలలో 73164 టన్నుల బరువు గల మూడు నౌకలను ప్రభుత్వ రంగంలోని నౌకా రవాణా వ్యవహారాల సంస్థలు 33677 టన్నుల బరువు గల ఎగుమతి మూడు నౌకలను ప్రయివేటు నౌకా రవాణా వ్యవహారాల సంస్థలు సేకరించడం జరిగింది. వీటిలో మూడు నౌకలు రుమేనియా నుంచి, ఒక నౌక జపాన్ నుంచి తెప్పించారు. రెండు నౌకలు హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం (విశాఖపట్నం) నుంచి తీసుకొన్నారు

రసాయన ఎరువుల విభాగం నూతన కార్యదర్శి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

పెట్రోలియమ్, రసాయనాల మంత్రిత్వశాఖ రసాయన ఎరువులు, రసాయనాల విభాగం కార్యదర్శిగా శ్రీ పి. జి. పెర్నాండెజ్ తమ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ పదవిలో శ్రీ కె. చాంద్‌దాస్ పనిచేశారు.

గజేంద్ర గడ్కర్ విమర్శ

(1వ పేజీ తరువాయి)

బాకులు లేక పలితాలెంత ప్రధానమో సాధనాలు, కార్య పద్ధతి కూడా అంత ప్రధానమని గాంధీజీ అన్నమాట అక్షరాలా సత్యమని, ఏ ఉద్యమమైనా కేవలం వ్యతిరేకతే ప్రధానంగా పెట్టుకొని సాగరాదని నిర్మాణాత్మకంగా ఉండాలని శ్రీ గడ్కర్ అన్నారు.

ప్రస్తుత ఉద్యమం సామాజిక ఆర్థిక దృక్పథమేమిటని కూడా ఆయన ప్రశ్నించారు. అవినీతిని నిర్మూలించడానికి ఇదమిత్థంగా చేస్తున్న హామీలేమిటని, ఉన్నత విద్యకెట్లా అభివృద్ధి పరచాలంటారని, నిరుద్యోగాన్ని తొలగించడమెట్లాగనికూడా ఆయన ప్రశ్నించారు.

అయితే ప్రతాన్యమ్మలో వ్యతిరేకాభిప్రాయాన్ని అంత మొందించడం ఉద్యమకారులైనవారికి ఆరోపణలనే పేరుగా దర్శాపు జరపడానికి ప్రతిపక్షాలతోను ఉన్నతాధికార సంఘాలు ఏర్పాటుకు వీలుగా ఒక చాసనం తేవాలని తీర్మానంలో కోరారు.

నిష్పక్షపాతమైన పరిశీలనగలవారికే ఈ సమస్య సమస్యలుగా నియమించాలని మూడిచారు.

లక్షసైటర్ల అధికారాలు, హక్కులను తెలియపరచే శాసనం తేవాలనికూడా తీర్మానంలో కోరారు.

పత్రికాలాభి హాయాన్ని తెలియచేసే హక్కుండాలని పార్లమెంటరీ పక్షస్వామ్య సమగ్రతకు ఇవి అవసరమని న్యాయవాదుల మహాసభలో అభిప్రాయ పడ్డారు.

సామాన్య జనానికి న్యాయ సహాయం అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర పథకాన్ని రూపొందించాలని వేరొక తీర్మానంలో కోరారు

తీర్మానాలు అమలు జరిగేట్టు కృషి చేయడానికై శ్రీ రంజనీ పటేల్ అధ్యక్షతన జాతీయ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు శ్రీ ఎం. సి. తంకారే శ్రీ డి పి సింగ్ (ఎం.పి కమిటి కన్వీనర్లు.

ఇందిరాగాంధీ వివరణ

(1వ పేజీ తరువాయి)

దానికి సంబంధమైన సమస్యలు చర్చకు వస్తాయి.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం కీలకంకారి 1971లో అటాలో జరిగింది.

నేటి సాయంత్రం ప్రధాని ఇందిరాగాంధీ ఇక్కడి నుండి పత్యేక విమానంలో కింగ్‌స్టన్‌కు బయలుదేరారు.

నేటి సాయంత్రం ప్రధాని లొంతాయి తెరుకొన్నారు.

విదేశాంగమంత్రి శ్రీ దశాన్ ఆమెవెంట వెళుతున్నారు.

టొంబాయి విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్, తదితర ప్రముఖులు ప్రధానికి స్వాగతమిచ్చారు

నేటి రాత్రి 9 గంటలకు ఆమె ఇక్కడ నుండి జమైకాకు బయలుదేరారు

హెచ్.ఎం.టి. ఫ్యాక్టరీ కృషికి రాజస్థాన్ మంత్రి ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27

రాజస్థాన్ ఎంపోరియం వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివచరణ్ మాథుర్ నేడు ఇక్కడ హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారాన్ని సందర్శించారు.

ఈ కర్మాగారం కృషిని, సాధించిన ప్రగతిని ఆయన ప్రశంసించారు ఆంధ్ర రాష్ట్రంలోని వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ సమస్యలతో కొన్నింటిని తీర్చాక్టరీ తీర్చగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్పొరేషన్ వ్యవసాయానికి పనికి వచ్చే యంత్రాల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసున్నదని ఆయన చెప్పారు

ఫ్యాక్టరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ బి. రామచంద్ర రాజస్థాన్ మంత్రికి ఫ్యాక్టరీపట్ల స్వాగతం చెప్పారు.

జమైకాలో భారత హైకమిషన్ కార్యాలయం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

జమైకా, భారతదేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత దృఢతరం చెయ్యడానికాను కింగ్‌స్టన్ నగరంలో భారత హైకమిషన్ కార్యాలయం శాశ్వత పద్ధతిలో ఏర్పాటు చెయ్యాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది ప్రస్తుతం ట్రినిడాడ్‌లోని భారత హైకమిషన్ కార్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా ఉన్న శ్రీ ఎన్.ఎన్. గుప్తా జమైకాలో భారత తాత్కాలిక దౌత్య ప్రతినిధిగా నియమితులు అయ్యారు ఆయన వెంటనే బయలుదేరి జమైకాకు వెళ్ళనున్నారు.

రాష్ట్రంలో వరిధాన్యం సేకరణకు తగిన ధరకై అభ్యర్థన

గుంటూరు, ఏప్రిల్ 27 (హి. స.)

రాష్ట్రంలో ధాన్యసేకరణధర క్వింటాలుకు నూరురూపాయలుగా నిర్ణయించాలని జిల్లా పరిషత్ సభ్యులు ప్రభుత్వాన్ని అర్థించాలని నిర్ణయించారు.

మొన్న జరిగిన సర్వసభ్యసమావేశంలో వ్యవసాయపు అప్పులు భారమయిన దృష్ట్యా రైతులకు గిట్టుబాటుధర చెల్లించాలని, క్వింటాలుధరకనీసం నూరురూపాయలు నిర్ణయించాలని పదవురు సభ్యులు కోరారు.

శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య, శాసనసభ్యులు పీటర్ పాల్‌చక్కా, పార్లమెంటు సభ్యులు శ్రీ సత్యబారాయణరావు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు

పత్తి కొనుగోలు ధర కూడా క్వింటాలుకు రు 600 ఉగా నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రయ్య, ప్రసంగిస్తూ ప్రతి రైతువద్ద నిల్వగల వాణిజ్య పంటల ప్రతి లేక్కను కొనుగోలు చేయడానికి కాటన్ కార్పొరేషన్, రాష్ట్ర వ్యాపార సంస్థల రంగంలోకి ప్రవేశించ నున్నాయని వెల్లడించారు.

ఈ సమావేశానికి శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

జమ్‌షెడ్‌పూర్‌లో కొట్లాటలు

జమ్‌షెడ్‌పూర్, ఏప్రిల్ 27 (పి టి.ఐ)

ఇక్కడ నేటి రాత్రి సంభవించిన కొట్లాటలో ఒకరు కత్తిపోట్లకు గురి అయిమరణించారు మరొకరు గాయపడ్డారు.

అంతకుముందు ఒక ఊరేగింపుపై రాళ్ళదాడి సంఘటనలో పలువురుగాయపడ్డారు.

పట్టణం అంతటా పోలీసుకాపలాఏర్పాటు చేశారు. 28మందిని అరెస్టు చేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు అధికారులు తెలిపారు.

టోగో అధ్యక్షునికి రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 27

టోగో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ దేశాధ్యక్షునికు రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరీ అహ్మదీ ఒక సందేశం పంపారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు (పి హెచ్)

వాటర్ వర్క్స్ సర్కిల్ పి నెం. 6-2-912
కిరణాబాదు, హైదరాబాదు-500004

చిట్ టెండరు ప్రకటన నెం.82

తేది 7-4-75

క్రింది తెల్పిన పనులకు ఎల్. ఎన్. టి. టెండర్ పద్ధతిపై రిజిస్టర్డ్ కంట్రాక్టర్లు పట్టభద్రులు మరియు పనుల పరిధుల నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. హెచ్ వాటర్ వర్క్స్ సర్కిల్, హైదరాబాదు వారికి 20-5-1975 తేదీ మధ్యాహ్నం 3-30 గంటల సమయ వరకు కిరణాబాదు, హైదరాబాదు-500004 వారి కార్యాలయంలో పీజు చెల్లించిన టెండర్లు స్వీకరింప బడును

వరుస నెం.	పని పేరు	ధరావతు పైకం	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి హెచ్	టెండరు ఫారాలు అందే చోటు	టెండరు ఫారాల ధర
1	హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నెం. 1. హైదరాబాదుకు సరఫరా కంటె కైరీలో ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం 99.60% ప్యూరిటీ లిక్విడ్ క్లోరిన్ సరఫరా చేయుట రు. 6 000/- రు.		హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నెం 1 గోషామహల్, హైదరాబాదు	రు. 21.00	12 నెలలు
2.	మహబూబ్ నగర్ పట్టణానికు భారత స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం 99.60% ప్యూరిటీ ఎక్విడ్ క్లోరిన్‌ను సరఫరా చేయుట రు. 2,200/- రు.		హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నెం. 2 కిరణాబాదు, హైదరాబాదు.	21.00	12 నెలలు

2. టెండర్లు అదే రోజున సాయంత్రం 4.00 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరు పి. హెచ్. వాటర్ వర్క్స్ సర్కిల్ లేదా వారి సమక్షంలో తెరువబడును.

3. పరానుతో బాటుగా టెండరు దాఖలుచేయుటకు ధరావతులు స్వీకరించుటకు ఆఖరు తేది 1-5-1975.

4. టెండరు దాఖలుచేయు, సూపరింటెండింగ్ ఇంజనీరు, పి హెచ్ వాటర్ వర్క్స్ సర్కిల్ హైదరాబాదు-500004 కార్యాలయం నుండి 5-5-75 నుండి 13-5-75 (రెండు రోజులు ఆదివారాలు) పని చేయు రోజులలో కార్యాలయపు వేళలో టెండరు షెడ్యూళ్ళ జిరాక్సు ధరలను చెల్లించి పొందవచ్చును టెండరు షెడ్యూళ్ళ జిరాక్సు నిబంధనలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి హెచ్), హైదరాబాదు పేరిట హెడ్ ఆఫ్ "ఎం హెచ్ 682-జ్యాషరిమి టెన్షన్ అడ్వాన్స్ (iii) అండర్ రిమిటెన్సెస్ బిటమ్స్ అడ్వాన్సుబుల్ డై పేడబ్లు డి బిటమ్ అడ్వాన్సుబుల్ టువర్డ్స్ ది కాస్ట్ ఆఫ్ టెండరు షెడ్యూళ్ళ"కు చెల్లించాలి. టెండరు దాఖలుమెట్లను పోస్టు ద్వారా పొందాలనుకొంటే టెండరు దాఖలుమెట్ల జిరాక్సుతో బాటుగా రు 10/- లనుఅదనంగా అదే హెడ్ ఆఫ్ ఎకౌంట్‌కు చెల్లించి జాబితాను పంపాలి. ఈ పైకం ఎట్టి పరిస్థితులలో వాపసు ఇవ్వబడదు.

5. ఆలస్యంగా స్వీకరింపబడినవి లేదా ధరావతు పైకం లేకుండా వచ్చిన టెండర్లు తిరస్కరింపబడును. ధరావతు పైకాన్ని బైరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో హెడ్ ఆఫ్ కెడిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ (బి) డిపాజిట్ సాట్ బేరింగ్ ఇంటర్స్ట్-848 సివిల్ డిపాజిట్ - పి డబ్లు. డి డిపాజిట్స్‌ను సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్త్) పేరిట తీయాలి. ధరావతు పైకం కలిసి నోటులోను, లేదా సెక్యూరిటీలు గం వకీలు లేదా తత్సమాన మొత్తాలలో టెండరు వెంట వచ్చిన అవి పూర్తిగా నిరాకరింపబడును.

6. టెండరు తమ రేట్లను అక్షరాలలోనూ అంకెలలోనూ పేర్కొనాలి. మరియు తాము పతి ఐటమును మొత్తాన్ని పేర్కొనాలి.

7. టెండరు వెంట సర్టిఫికేట్ ఆఫ్ కమర్షియల్ అధికారి నుండి పొందిన ఇన్ కమ్ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను జతపర్చాలి.

8. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరు పి హెచ్ వాటర్ వర్క్స్ సర్కిల్, హైదరాబాదుకు హక్కు గలదు

9. టెండరు షెడ్యూళ్ళ కొనుగోలుకు పంపే దరఖాస్తులతో క్రింది సమాచారాన్ని కూడా పొందుపర్చాలి.

I iii వ తరగతి లేదా అంతకు మించి తరగతిలో కంట్రాక్టరుగా నమోదులో సమర్పించిన ఆధారాలు.

II గత 2 సంవత్సరాలలో నిర్వహించిన పని సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే ధృవపర్చబడిన సంవత్సరాల వారీగా.

11 సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే ధృవపర్చబడిన ప్రస్తుతం కొనసాగుతున్న పనులలో.

సం/- పి. రామయ్య నాయుడు
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. హెచ్
వాటర్‌వర్క్స్ సర్కిల్, హైదరాబాదు 500004

(DIPR- 518/CL)

శ్రీరాముడు, అర్జునులకు మాత్రమే వాటంతటవే నిండే అమ్ములపొదులు ఉండేవని మీకు తెలియునా?

వాటర్ సప్లై సైపటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్,

పోస్ట్ బాక్స్ నెం. 1514, 2670/74, ఘాస్మండిరోడు, సికింద్రాబాద్-500003. ఫోను: 78889

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
కార్యాలయము,
సికింద్రాబాదు డివిజన్

నెం. 1376/DP.2/75. తేది : 28-4-1975

ప్రకటన

విషయం:- సికింద్రాబాదు స్విమ్మింగ్‌పూల్‌లో సైకిల్‌స్టాండ్‌పీజును సేకరించే హక్కు

1975-76 సంవత్సరానికి సికింద్రాబాదు సర్దార్‌పటేల్ రోడ్‌న స్విమ్మింగ్ పూల్‌లో సైకిల్‌స్టాండ్ నడుపుటకు 5-5-1975 తేదీ మధ్యాహ్నం 3-00 గంటవరకు పీజువేయబడిన బిందెట్లు ఆహ్వానింపబడుచున్నవి. సికింద్రాబాదు, సర్దార్‌పటేల్ రోడ్‌లో స్విమ్మింగ్‌పూల్‌వద్ద సైకిల్‌స్టాండుకు ఎదుటగా తల్పిన పైకాన్ని ప్రతిపాదించిన వెంట ధరావతు పైకంగా పంపాలి

సికింద్రాబాదు సర్దార్ పటేల్‌రోడులో స్విమ్మింగ్ పూల్‌కు సైకిల్ స్టాండ్ పీజు వసూలుచేసే హక్కుకు ధరావతు పైకం రు. 200-00

కె. పుల్లారెడ్డి,
డిప్యూటి సీవరేజ్,
ఎం సి హెచ్, సికింద్రాబాదు డివిజన్

మున్సిపాలిటీ కార్యాలయము
భువనగిరి నల్లగొండజిల్లా

నం. తేది.

ప్రకటన

1965 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని పరిచ్ఛేదము 83 పనుసరించి యిందుమూలముగ సమస్త ప్రజలకు తెల్యపరచిన మేమనగా భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ లోగడ తీర్మానము నె 44 తేది 31-1-1975 లో సెక్షన్ 81లో తెలిపి చదివిన సెక్షన్ 86 ప్రకారము 1.4.1975 తేది నుండి మున్సిపల్ కౌన్సిల్ పరిధులలోగల భవనములపై ఆస్తిపన్ను హెచ్చింపని విధించుటకు ప్రతిపాదించి అట్టి ఉద్దేశము సెక్షన్ 81 (2) మొదటి నిబంధన ననుసరించి ఆంధ్రభూమి దినపత్రిక తేది. 28-2-1975 లో ప్రచురించి యిట్టి వివరములలో ఆక్షేపణలు ఉన్న యెడల ప్రచురింపబడిన తేదినుండి ఒక నెలలోగా కౌన్సిల్ పరిశీలన నిమిత్తము పంపుటకు కోరబడినది. ఎట్టి ఆక్షేపణలు రానందున భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ 1-4-75 తేదినుండి మరల ప్రకటన చేయువరకు దగువ తాత్కాలికపు రేట్లు ప్రకారము భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ పరిధులలో ఆస్తిపన్ను విధించుటకు 25-3-1975 తేదిగల తీర్మాన నెం. 68 తీర్మానములో నిర్ణయించబడినది.

ఆస్తిపన్ను వివరములు	ఆస్తిపన్ను సంబంధపు అదే విలువపైన పతిపాదించబడిన రేటు
	హెచ్చింపబడిన రేటు సంబంధపు అదే విలువపైన 1-4-1975 నుండి
1. సాధారణ పనులకు	12% శాతము
2. విద్యుత్ పనులకు	2% శాతము
3. లైబ్రరీ పనులకు	4% శాతము
మొత్తము	18% శాతము

ముజవరుద్దీన్ ఖాన్
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్
మున్సిపల్ కౌన్సిల్ భువనగిరి
జి నల్లగొండ

భువనగిరి

దిగుమతుల ప్రత్యామ్నాయ పరిశ్రమలకు విదేశీమారకద్రవ్యం

ప్రభుత్వానికి వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (పి.టి.ఐ.)

విదేశీమారక ద్రవ్యం పెట్టుబడిపెట్టే కర్మాగారాలలోనికి తీసుకొనే వాణిజ్య అవసరాల నిమిత్తం విదేశీ మారక ద్రవ్యాన్ని విరుదల చేయడం వాంఛనీయం పెట్టుకోవాలని భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య నేడు ప్రభుత్వానికి సూచించింది.

ఏదైనా పరిశ్రమను ఏర్పరచడానికి విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదల చేసినప్పుడు ఆ యూనిట్‌వల్ల విదేశీ మారక ద్రవ్యం ఎంత లభిస్తుంది లేక ఎంత ఆదా అవుతుందనేది గణనకు తీసుకోవాలని ఈ సమాఖ్య 48వ వార్షిక సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని బిర్లా రామ్ ప్రతిపాదించారు. విదేశీ మారక ద్రవ్యంలో స్వకీయ సమృద్ధత సాధనకు సంబంధించిన ఈ తీర్మానంలో ఏదైనా యూనిట్‌కు విదేశీమారక ద్రవ్యాన్ని అందాలి అనేప్పుడు ఆ పెట్టుబడి పెట్టిన కారణమైన విదేశీ మారక ద్రవ్యాన్ని అర్థం చేసుకోవాలి. విదేశీ మారక ద్రవ్యం విడుదలను వినియోగాన్ని సమీక్షించే దుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఇప్పటివరకు జాతీయ విదేశీ మారకం వనరులను సమర్థంగా అమలు యిషీ దేయడం జరుగలేదని ఇప్పుడు విదేశీ నిల్వలు తగ్గిపోతున్న సమయంలో మన విదేశీ మారక ద్రవ్యాన్ని సవ్యంగా వినియోగించుకొనడం అవసరమవుతున్నదని తరత్‌రామ్ పేర్కొన్నారు.

ఏదైనా యూనిట్లు విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదల చేసేప్పుడు ఆ యూనిట్ దిగుమతుల అవసరాన్ని తగ్గిం చే ప్రత్యామ్నాయ సామగ్రిని ఉత్పత్తి చేసుండా? ఎగుమతులు పెరుగడానికి దోహదమిస్తుందా? లేక మన దేశంలో వినియోగించుకొనే సామగ్రి ఉత్పత్తికి ఉద్దేశించినదా? గమనించాలని అవసరాన్ని బట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదల చేయాలనికూడా ఈ వార్షిక సభ అభిప్రాయపడినది

కేవలం ఎగుమతులకు ప్రాధాన్యాన్ని ఇవ్వకూడదు ప్రభుత్వం ఈ విధానాలను నిర్ణయించరాదని దిగుమతులకై చల్లించే విదేశీ మారక తరగాన్ని దృష్టిలోకి తీసుకోవాలని తరత్‌రామ్ సూచించారు

దిగుమతులకు ప్రత్యామ్నాయంగా సామగ్రిని ఉత్పత్తిచేసే పరిశ్రమలకే ప్రాధాన్యాన్ని ఇవ్వాలని అప్పుడే స్వయం సమృద్ధతను సాధించగలమని ఎగుమతి చేసే సామగ్రిని ఉత్పత్తిచేసే పరిశ్రమలకు బదులు ఈ పరిశ్రమలు విదేశీ మార్కెట్ల ప్రభావాలకు లోనుకావలసిన అవసరం ఉండదని ఆయన వాదించారు దిగుమతి చేసుకొనే సామగ్రికి ప్రత్యామ్నాయ సామగ్రిని ఉత్పత్తిచేసే పరిశ్రమలు విదేశీ మారకం ఆదాన్ని బాలా వరకు పొదుపు చేస్తాయని ఆయన అన్నారు

ఎరువుల ఫ్యాక్టరీలను పోత్సహించడం వల్ల గోదుమల దిగుమతులు తగ్గుతాయని, పి రదిక్ సూలు కర్మాగారాలను పోత్సహించడం వల్ల పత్తి దిగుమతులు తగ్గుతాయని ముంబయి తుంబేపి పొదుపులవ్యాప్తరీల పల నూనెలు కోప్రాలు ఆదాఅవుతాయని, ఆర్థికశాఖ కమిత్ర ఉక్కుయంత్రాలు గ్రి విద్యుత్తుకి సామగ్రి తయారీ శాలలు మాన్యాన్ని నిందిస్తున్నాయి దాదాపు రెండు వందల పదిహేనుమందిని యీ సర్వే సందర్భంగా ఇంటర్వ్యూ చేయట జరిగింది వీరిలో అరవై మంది సమ్మెచేసున్న ఉద్యోగులు, 40 మంది సూపర్వైజరీ సిబ్బంది. మిగిలినవారు డాక్టరు యూనియన్లు, న్యాయవాదులు, విద్యార్థులు ఉపాధ్యాయులు మున్నగు వివిధవర్గాలకు చెందినవారు

ఉద్యోగులు, గృహిణులు, దర్జీలు, శిక్షకులు యజమానులు మున్నగు వారినికూడా కొంత మంది విద్యార్థుల సహాయంతో యీ సర్వే చేశారు ఇందులో ఉభయ పక్షాలు మరికొంత అవగాహనతో బాధ్యతయుతంగా వ్యవహరించి సమ్మె నివారించవలసినదని యింటర్వ్యూలో అనేకమంది అభిప్రాయపడారు పరిస్థితులు యిలా మారటానికి ఉభయపక్షాల బాధ్యత ఉందని వారు అభిప్రాయపడ్డారు.

భారీ పలకాల ఫ్యాక్టరీ సిబ్బంది సమ్మెపై భిన్నాభిప్రాయాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 27 (హి.స.)

భారత భారీ పలకాలు, పాత్రల సంస్థలో గత యిరవై రోజులుగా జరుగుతున్న సమ్మెకు అత్యధిక ఉద్యోగులు ధైర్యమైన మద్దతు నిస్తున్నారని ఆంధ్ర విశ్వవిద్యాలయ కామర్స్‌విభాగం అధిపతి సీనియర్ లెక్చరర్ వి శివయ్య జరిపిన సర్వేలో వెల్లడయింది

సమ్మెలో పాల్గొనని సూపర్‌వైజరీ సిబ్బందిలో యీసమ్మె విషయమై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ సర్వే ద్వారా స్పష్టమయింది పలువురు కూడా యీ సమ్మెపై విభిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ యాజమాన్యానికి సమ్మెంటే వర్గాలకూడా పరిస్థితి యింత క్లిష్టంగానందుకు యాజమాన్యాన్ని నిందిస్తున్నాయి దాదాపు రెండు వందల పదిహేనుమందిని యీ సర్వే సందర్భంగా ఇంటర్వ్యూ చేయట జరిగింది వీరిలో అరవై మంది సమ్మెచేసున్న ఉద్యోగులు, 40 మంది సూపర్వైజరీ సిబ్బంది. మిగిలినవారు డాక్టరు యూనియన్లు, న్యాయవాదులు, విద్యార్థులు ఉపాధ్యాయులు మున్నగు వివిధవర్గాలకు చెందినవారు

ఉద్యోగులు, గృహిణులు, దర్జీలు, శిక్షకులు యజమానులు మున్నగు వారినికూడా కొంత మంది విద్యార్థుల సహాయంతో యీ సర్వే చేశారు ఇందులో ఉభయ పక్షాలు మరికొంత అవగాహనతో బాధ్యతయుతంగా వ్యవహరించి సమ్మె నివారించవలసినదని యింటర్వ్యూలో అనేకమంది అభిప్రాయపడారు పరిస్థితులు యిలా మారటానికి ఉభయపక్షాల బాధ్యత ఉందని వారు అభిప్రాయపడ్డారు.

ద్రవ్యోల్బణ రేటు 32నుండి 7 శాతానికి తగ్గినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (పి.టి.ఐ.)

1975 మార్చితో పూర్తి అయిన ఆరు నెలలలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ద్రవ్యోల్బణం రేటు 32 శాతం నుండి ఎనిమిది శాతానికి తగ్గినదని అయితే ధరల స్థిరీకరించబడినాయని గాని ద్రవ్య సరఫరా పెరుగుతోన్న సరఫరాకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కాని తలచడానికి వీలులేదని ప్రభుత్వం భావిస్తున్నది.

ద్రవ్య అవసరాలు సరఫరా పరిస్థితి మధ్య వ్యత్యాసాన్ని నిర్మూలించే వరకు ద్రవ్యోల్బణ నిరోధక చర్యలను కొనసాగించాలని 1975లో వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులకు నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించవలసితే 1975-76 లో ధరల స్థిరీకరణ కృషి ఆశించిన ఫలితాలను ఇవ్వగలదని తలచవచ్చని అంకాలు పరాలు సూచిస్తున్నాయి ప్రధాని, ఆర్థిక మంత్రి ఇలవల ఆర్థిక సంబంధమైన కంట్రోళ్లను ఇప్పటికే సడలించి వీలులేదని అవసరమైన సందర్భాలలో మాత్రం పరిపక్వ పోకడలను పెంగల ఆచరణ తొలగించవచ్చని తెలియ చేశారు

ద్రవ్యోల్బణాన్ని శీఘ్రగతిన అదుపు చేయగలుగుతున్నందుకు అధికార వర్గాలు సంతృప్తిని కనబరిచాయి. బిటన్ లో ఇంకా ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు కొనసాగిస్తున్నది

1974 సెప్టెంబర్‌లో ద్రవ్యోల్బణం రేటు 32 శాతం ఉండగా అది అప్పటి నుండి క్రమంగా తగ్గిపోతూ వారి బించింది 1975 మార్చి ఆఖరు వరకు ద్రవ్యోల్బణం రేటు 7.6 శాతం ఉన్నది 1974జూలై లో తీసుకున్న ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు అశ్రమమిల్లల వెలికితీతకు దోహదపడాయి కార్యకలాపాల నిరోధానికి ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా లోకు ధరలు తగ్గ ప్రారంభించాయి.

1975 మొదటి మూడు మాసాలలో ధరల దోరణి తగ్గు ముఖంగానే ఉన్నా ఉత్పత్తులను పెంచడానికి నిరంతరం తీవ్రంగా కృషి జరుగాలని జీవితావసరాల సామగ్రి అవసరాలు సరఫరా సమతూకంలో ఉండేలా చూడాలని అధికార వర్గాలు సూచించుతున్నాయి ఉత్పత్తి రేటుకు తగ్గట్టుగా ధన్య సరఫరా పరపతి పొర్యాలను విస్తరించాలని ఈ వర్గాలు కోరుతున్నాయి.

వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులు బాగా పెరుగనందున ధన్య సరఫరా పెరుగుదలకు అరికట్టడానికి వీలులేదు

1974-75 వ్యవసాయ ఉత్పత్తి అంతకు క్రితం సంవత్సరం ఉత్పత్తి కన్నా అధికంగా ఉంటుందని ఆశించడానికి వీలులేదు (ఖరీఫ్ పంట ఉత్పత్తి అశించినంతగా లేదు) పారిశ్రామిక ఉత్పత్తి ఒక మోస్తరుగానే పెరిగింది కొన్ని ఉత్పత్తి ధన్య ఉత్పత్తి వరుకుల రవాణా విద్యుత్తుకి సంబంధించిన పరిస్థితి వరుగుయినందున 1975-76 లో పారిశ్రామిక ఉత్పత్తి పెరుగవచ్చును పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు పెరుగడానికి కారణం దాని ఉత్పత్తి వ్యయం పెరిగింది వేతనాలు కరువుభత్యం పెంచవలసి రావడమేనని వీని వల్ల ధరల నియంత్రణను సాధించడంలో కొంత ఆలస్యం జరుగవచ్చని అధికార వర్గాలు భావిస్తున్నాయి

కాశ్మీర్ ప్రజలకు సైన్యం చేసిన సేవల ప్రశంస

జమ్మూ ఏప్రిల్ 27 (పి.టి.ఐ.)

కాశ్మీర్‌ను బలవంతంగా ఆక్రమించడానికి 1947 లో పాకిస్తాన్ దురాక్రమణ దారులు ప్రయత్నించినప్పుడు కాశ్మీర్ ప్రజలకు సైన్యంచేసిన సేవలను ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ప్రశంసించారు

ఉత్తర సరిహద్దులో ఒకచోట సెనికులు సైనికాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ షేక్ అబ్దుల్లా కాశ్మీర్ ప్రజలను సమయానికి అమకోవడంద్వారా భారతసైన్యం తన ఉత్తమ ఆదర్శాలను నిలుపుకొన్నదని అన్నారు

పాకిస్తాన్ స్థాపకుడు జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని నిరాకరించి కాశ్మీర్ ప్రజలు 1947 లోనే తమ భవిష్యత్తును భారతదేశముతో ముడివేసుకున్నారని షేక్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు సెక్యులరిజం ప్రజాస్వామ్యం, సోషలిజం ఆదర్శాల సాధనకు సైన్యం తోడ్పడుతుండటం గర్వకారణమని ఆయన అన్నారు.

భూస్వాముల దౌర్జన్యానికివ్యతిరేకంగా ఆలూరులో ఉద్రేగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఏప్రిల్ 27

డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన ఆలూరు తాలూకా, ఆలూరు గ్రామంలో ఇటీవల భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా బహిరంగమైన ఊరేగింపు జరిగింది చుట్టు పక్కల పది గ్రామాల పేద ప్రజలుకూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు

అనంతరం జరిగిన బహిరంగసభలో న్యాయవాది శ్రీ బి తారకం మాట్లాడుతూ, గడపోచలు గిడాన్ని బండిలేనట్లుగానే, పేదలే భూస్వాముల ఆటలు కట్టి దగలని ఈనాడు అవమానించబడ్డ శ్రీ పురుషులు రేపు తరగబడితే సిద్ధేయగులని అన్నారు పెత్తందారీతనాన్ని నాశనంచేసే రోజులు వస్తున్నాయని, అందుకు సమస్యగా పోరాడాలని శ్రీ రాజారామ్ అన్నారు

శ్రీయుతులు ఆశీర్వాదం, శ్రీహరి, శ్రీ రాజేశ్వర్, వెంకటనరసయ్య, దేవానందం, జగన్నాథ్ కాంతయ్య, నిర్మలాలు, గంగారాం మాట్లాడుతూ పభుత్వ నిర్లక్ష్య వైఖరిని, భూస్వామ్యవర్గ దౌర్జన్యాలను నిశితంగా విమర్శించారు

రసాయనఎరువులవినియోగం 40శాతంతగ్గించే ఆల్గేమిశ్రమం

భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధికారి డాక్టర్ వెంకటరామన్ వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (పి.టి.ఐ.)

దేశంలోని రైతులందరూ ఇకపై భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ రూపొందించిన "ఆల్గే" మిశ్రమాన్ని రసాయనిక ఎరువులకు బదులుగా ఉపయోగించి ఎరువుల వినియోగాన్ని చాలా భాగం తగ్గించివేయవచ్చును

నీలంగానూ, అకుపచ్చగానూ ఉండే ఈ ఆల్గే మిశ్రమం నత్రజనిని నేడుగా గాలినుండే స్వీకరించి మొక్కలకు అందజేసుందని పరిశోధనాసంస్థ మైసూరులోయలజిస్టులు కనుగొన్నారు

పరిశోధనకు సంబంధించినంతవరకు ఈ ఆల్గే మిశ్రమాన్ని ఉపయోగించడంవల్ల సుమారు 40 శాతంవరకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చునని పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులూ వ్యవసాయదారుల పొలాలలోనూ చేసిన ప్రయోగాలవల్ల తెలియవచ్చింది

కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలోని ఆల్గే పాఖర్టు సమన్వయాధికారి డాక్టర్ జి ఎస్ వెంకటరామన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆల్గే మిశ్రమాన్ని యిప్పటికే బాలామంది రైతులు వాడుతున్నారని చెప్పారు

"ఒక కిలో ఆల్గే మిశ్రమాన్ని వాడితే అది 30 కిలోల రసాయనిక ఎరువు యిచ్చే ప్రయోజనాన్ని ఇస్తుందని కూడా డాక్టర్ వెంకటరామన్ ఇటీవల ఒక గోష్ఠిలో చెప్పారు.

తమిళనాడులో తంజావూరు జిల్లాలోని ఒక రైతు ఈసారి తన అనుభవాన్ని తలిచి ఈసారి మూడు నాలుగు పంటలకు పడుసగా ఆల్గే మిశ్రమాన్ని వాడడంవల్ల తర్వాత పంటలు కొద్ది రసాయనిక ఎరువుల వినియోగ తోటి అధికమైన పంటల నిస్తున్నాయని అన్నారు

ఈ ఆల్గే మిశ్రమం అన్నిరకాల భూమి లనూ దనిక భూములను సేంద్రియం చేయడానికి ఉపయోగిస్తుంది ఈ దృష్ట్యా హెక్టార్‌కు ఎంత మొత్తంలో ఆల్గే మిశ్రమాన్ని వాడాలో పరిశోధనా సంస్థ ఒక ప్రమాణాన్ని కూడా నిర్ణయించింది.

ఆల్గే మిశ్రమాన్ని తయారు చేసుకొనడానికి అవసరమైన "ఆల్గావ్" భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థలో లభిస్తుంది. దాని సహాయంతో వ్యవసాయదారులు ఒక మీటరు వెడల్పు, రెండుమీటర్ల పొడవు, 15 సెంటిమీటర్ల లోతుగల చిన్న ఆకు మడలో ఈ ఆల్గే మిశ్రమాన్ని తయారు చేసుకోవచ్చును. 10 రోజులపాటు ఈ ఆల్గేని పెంచగానిచ్చి ఎండబెట్టి దానిని పొలంలో వెయ్యవలసి యుంటుంది పైన చెప్పిన సంస్థ అభివృద్ధిలో పెరిగిన ఆల్గే ఒక హెక్టారు పొలానికి ఒక పంటకు సరిపోతుంది.

ఈ నీలపు అకుపచ్చని ఆల్గేని ఆస్సాం తేయాకు తోటలలో ఉపయోగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని డాక్టర్ వెంకటరామన్ చెప్పారు

ఈ ఆల్గే సత్తజనని మొక్కలకు లభింపజేయడమేకాక పండల పెరుగుదలకు అవసరమైన ఇతరపదార్థాలను విటమిన్లను కూడా ఉత్పత్తిచేసి పంట మొక్కలకు లభింపజేస్తాయనీ పత్తి రైతులు ఈ ఆల్గేని ఉపయోగించిన పక్షంలో రసాయనిక ఎరువుల వినియోగం చాలావరకు తగ్గిపోతుందని డాక్టర్ వెంకటరామన్ అన్నారు.

ఎన్.సి.సి. కేడెట్లకు ప్రత్యేక శిక్షణ శిబిరాల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (హి.స)

దేశంలో వివిధ రాష్ట్రాలలో ఈ ఏడాది జరిగే యన్ సి.సి శిబిరాలలో 25000 కేడెట్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. యన్.సి.సి డైరక్టరేట్ ఈ శిబిరాలలో కేడెట్లకు ఈ ఏడాది దీన దయాళ్ని మూడు రూపాయలనుండి నాలుగు రూపాయల నలభై పైసలకు పెంచింది

నేషనల్ కేడెట్ కోర్ డైరక్టర్ మేజర్ జనరల్ భట్టాచార్య పత్రికా ప్రతినిధులకు వివరించారు తరియవేసూ రాష్ట్రాలలో జరిగే శిబిరాలలో 18,880 మంది కేడెట్లు, కేంద్ర డైరక్టరేటు నిర్వహించే శిబిరాలలో 10,500 కేడెట్లు పాల్గొంటారని చెప్పారు.

కేంద్ర డైరక్టరేటు ప్రత్యేక శిబిరాలు కేరళ, రాజస్థాన్, అస్సాములలో నిర్వహిస్తుందని ఆయన చెప్పారు.

త్వరలో ప్రభుత్వ గ్రంథాలయ సిబ్బంది సమస్యల పరిష్కారం

కాకినాడ సభలో మంత్రి దేవానందరావు హామీ

కాకినాడ, ఏప్రిల్ 27 (పి.టి.ఐ.)

ప్రభుత్వ గ్రంథాలయాల్లో పనిచేసే 19 వందల మంది ఉద్యోగుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని లైబ్రరీ శాఖ మంత్రి డాక్టర్ సి హెచ్. దేవానందరావు కేడిక్కడ చెప్పారు

తూర్పు గోదావరిజిల్లా కేంద్ర లైబ్రరీ 29వ వార్షికోత్సవ సభలో మంత్రి శ్రీ దేవానందరావు ప్రసంగిస్తూ పై హామీ ఇచ్చారు.

గ్రంథాలయాల సిబ్బంది ఎట్టి ఆందోళనకూ దిగకుండా క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నందుకు మంత్రి వారిని అభినందించారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో గ్రంథాలయాలు నిర్వహించే పాత్ర విశిష్టమైనదని ఆయన అన్నారు.

గ్రంథాలయాలలో కొత్త పుస్తకాల కొరత ఏర్పడుతున్నదన్న ఆరోపణకు అవకాశం లేకుండా చేయడానికి లైబ్రరీలు ఉమ్మడిగా బడ్జెట్‌లో 25 శాతం మొత్తంతో తమకు కావలసిన పుస్తకాలను కొనుగోలు చేసుకొనే సౌకర్యం కల్పిస్తామని ఆయన తెల్పారు.

కులాంతర వివాహాలు చేసుకొన్న వారికి ఉపాధి కల్పనకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి వార్తలు)

సికింద్రాబాద్, ఏప్రిల్ 27

కులాంతర వివాహాలు చేసుకొన్న వారికి ఉపాధి కల్పించడానికై ప్రభుత్వం తగిన చర్యలు గైకొనాలని ఆంధ్ర ప్రదేశ్ కుల నిర్మూలన సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం పదవ మహాసభలు ఇటీవల ఖమ్మంలో జరిగాయి పెద్దకోర్టు న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు ఈ సభలకు ప్రారంభోత్సవం చేశారు

శ్రీయుతులు వార్ల సింగ్ పేశ్వరరావు, బోయి భీమన్న, సి ఎర్రన్న, శి. బాపురెడ్డి జ్ఞానానంద కవి, శ్రీమతి పేరుమల్ల అపర్ణ ఈ సభలో ప్రసంగించారు

కులాంతర వివాహాలు చేసుకొన్న వారిపైన జరిగే అత్యాచారాల నివారణకు శాశ్వత పాతిపదికపై ఒక కమిటీని నియమించాలని కూడా ఈ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

గీత కార్మికుల ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటుకై విజ్ఞప్తి

వరంగల్ ఏప్రిల్ 27

గీత కార్మికులకు సహాయం అందించడానికి వారికి ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని మహబూబాబాద్ తాలూకా గీత కార్మికుల సహకార సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మరిపడలో ఇటీవల ఈ సహకార సంస్థ సదస్సు జరిగింది సదస్సులో ప్రభుత్వానికి పై విధంగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విన్న నీటి వనరుల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఈ సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు

జిల్లా గీతకార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ మాచర్ల జగన్నాథం సభకు అధ్యక్షత వహించారు

ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి శాసన సభ్యులు శ్రీ ఎస్. యతిరాజారావు, శ్రీ వెంకటరెడ్డి, శ్రీ జి. జనార్దన రెడ్డి శ్రీ వంగ సుబ్బారావు ప్రభృతులు సభలో ప్రసంగించారు

పారిశ్రామిక వివాదాలచట్టం మార్పు చేయాలని సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 27 (హి.స.)

పారిశ్రామిక రంగంలో కార్మికులకి యాజమాన్యానికి ఏర్పడిన వివాదంలో సంప్రదింపుల పద్ధతి వివరమయినపుడు లేబర్ ఆఫీసర్ ఆ కేసును లేబర్ కోర్టుకు గాని లేబర్ ట్రిబ్యూనల్‌కు గాని నివేదించేలాగున పారిశ్రామిక వివాదాల చట్టంలో మార్పులు తేవాలని, కార్మిక నాయకులు ఈ మేరకు ఆందోళన జరుపాలని రాష్ట్ర పౌర హక్కుల సమితి కార్యదర్శి శ్రీ ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వెంకటేశ్వర్లు ఒక పత్రికనద్వారా ఈవిజ్ఞప్తి చేస్తూ, పారిశ్రామిక వివాదాల చట్టం ఈమేరకు సవరణజరగినపుడే కార్మికునికి న్యాయం కలుగగలదని, ఈ చట్టంలోని 11వ సెక్షన్ సవరణ జరిగి నాలుగు సంవత్సరాలయినా ప్రభుత్వం అనేక సందర్భాలలో కార్మిక వివాదాన్ని లేబర్ కోర్టుకు నివేదించ నిరాకరించిందని తత్ఫలితంగా కార్మికుడు హైకోర్టుకు పోవలసివస్తున్నదని అన్నారు.

కార్మికునికి న్యాయాన్ని తీర్చవలసిన మార్గాలను మూసివేయడానికి ప్రభుత్వానికెంగా మాత్రం అధికారం లేదని ఆయన అన్నారు

మారుతున్న సమాజావసరాల కనుగుణంగా ప్రభుత్వం తమ కార్మిక విధానాలను మార్చుకోవాలని, కార్మికులకు న్యాయం కల్గించాలని ఆయన కోరారు.

చంబల్ నదీలోయ పథకానికి ప్రపంచ బ్యాంకు సహాయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (హి.స)

చంబల్ నదీ లోయలో వ్యవసాయాభివృద్ధి నిమిత్తం ప్రపంచ బ్యాంకు అందచేయనున్న రు 30 కోట్ల రుణ సహాయానికు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసేందుకు మధ్యప్రదేశ్ రెవిన్యూ కమిషనర్ శ్రీ ఆర్. కె. పాండే నాయకత్వంలో ఒక ఉన్నతాధికార బృందం త్వరలోనే వాషింగ్టన్ సందర్శించనున్నది.

రాష్ట్రపతుల మంత్రి శ్రీ సేథీ తీసుకొన్న కృషి జరిపి ఐక్యరాజ్యసమితి నుండి రు 120 కోట్ల మేరకు సహాయాన్ని పొందగలిగారు ఈ ఒప్పందం అనుసరించి తమ పాంతంలో వ్యవసాయాభివృద్ధికి పశ్చిమ జర్మనీ రు 60 కోట్లు సహాయం అందచేసింది

ఇదిగాక మధ్యప్రదేశ్‌లో పాడి పరిశ్రమాభివృద్ధి కొరకు ప్రపంచబ్యాంకు రు 17 కోట్ల సహాయం చేయడానికి అంగీకరించింది ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ అభివృద్ధి సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో పనిచేసేకార్మికులకు తక్కువ ధరలకు భోజనం పెట్టేందుకు ఒక కోటి 26 లక్షల రూపాయలనుసమకూర్చింది.

కేసుల సత్వర పరిష్కారానికై జడ్జీలకు సూచన

వరంగల్, ఏప్రిల్ 27 (పి.టి.ఐ.)

కోర్టులలో కేసులు పేరుకుపోకుండా వెంటవెంటనే పరిష్కరించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె మాధవరెడ్డి న్యాయమూర్తులకు సూచించారు.

గత రాత్రి ఇక్కడి ఏర్పాటయిన స్థానిక న్యాయవాదుల సంఘ సమావేశంలో మాట్లాడుతూ, న్యాయమూర్తులకు మధ్య సదవగాహన కలగాలని ఆయన అన్నారు.

సంఘాధ్యక్షుడు శ్రీ వి. రాజేశ్వరరావు శ్రీ మాధవరెడ్డి స్వాగతం చెప్పారు.

నగరంలో నేడు

శ్రీ మద్రామాయణోపన్యాసములు: సికాబాదు కాంటీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో పురాణోపన్యాసకేసరి బిరుదాంకిత శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి సాయంత్రం 6-30 గంటలకు తరతరగుహ సమాగమము, పాదుకాపట్టాభిషేక ఘట్టాలను వివరిస్తారు.

కొత్త డిజైను ఆభరణాలు
22 క్యారట్ బంగారం
సూరజ్ భాన్ అండ్ కంపెనీ
అమ్మకం కొనుగోలు తాకట్టు
గుల్జార్ హౌజ్, హైదరాబాద్.
ఫోన్: 42714

లోటి సంస్థ:
గణేశ్ అండ్ కంపెనీ
ఆబిడ్‌రోడ్, హైదరాబాదు.
ఫోన్: 82861.
(Khan & Sons

జిల్లాపరిషత్ కార్యాలయము
సంగారెడ్డి, జిల్లా మెదక్.
నెం. ఎ 1/2054/74-75
తేది 21-4-75

టెండరు ప్రకటన

మెదకు జిల్లాలోగల ఉన్నత పాఠశాలల కొరకు పర్నిచరు సరఫరా చేయుటకుగాను సీలుచేసిన టెండరు దిగువ సంతకముచేసిన వారి పేరిట కోరబడుచున్నవి పెర్నిచరు సరఫరాచేయుటకు సెంటులు స్టోరు పరేజీ డిపార్టుమెంటులో రిజిస్టరయిన సరఫరాలు మరియు టెండరు యితర నూమూలు నిబంధనలను సంతృప్తి పరుచేవారు టెండరు పంపుకొనవచ్చును టెండరు ఫారములను మరియు టెండరు షెడ్యూలును రూ 10/- చెల్లించి జిల్లాపరిషత్ ఆఫీసు పనిచేయు వేళలో 2-5-1975 నుండి 5-5-1975వరకు పొందవచ్చును సీలుచేసిన టెండరు ఫారములు 6-5-1975 నాడు 3 గంటలవరకు స్వీకరించబడును. అదేరోజు 4-00 గంటలకు సెక్రటరీగారి సమక్షమున టెండరు తెరువబడును. టెండరు అంగీకరించుటగాని నిరాకరించుటకు గాని ఈకార్యాలయానికి సంపూర్ణ అధికారము గలదు ఎటి అక్షేపణలు చెల్లనేరవు. టెండరు ఫారము సబ్మిట్ చేసునపుడు సేలు టాక్సు మరియు ఆదాయపు పన్ను యొక్క క్లియరన్సు సర్టిఫికేటు ఇవ్వవలసి యుండును సరిగ్గా నింపబడకగాని రూ. 250/- ధరావతు చేలాను ద్వారా గాని డిమాండు డ్రాఫ్టుద్వారా గాని సెక్రటరీగారి పేర జతచేయవలెను.

ఎం.బి.జి. కార్యదర్శి
జిల్లాపరిషత్ సంగారెడ్డి



25% తక్కువ ఖర్చులో లభించే ఒకే ఒక నాణ్యమైన ఉతికే పౌడర్

సూపర్ 777
డెటర్జెంట్ ఉతికే పౌడర్
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో

విపరీతంగా ధరలు పెరుగుతున్న ఈ రోజుల్లో, ఉతికే పౌడర్‌లు కూడా జరిగా ఉంటున్నాయి. అయితే, సూపర్ 777 ఉతికే పౌడరు మాత్రం ఇది నర్తించదు. ఇది తక్కువ ఖర్చులో—25% తక్కువలో లభిస్తుంది! దీనికి కారణం? మేము ముడిసరుకుల ఖర్చులు...ప్యాకింగ్ ఖర్చులు అనవసరపు ఖర్చులు తగించి చేయడమే.
అయితే నాణ్యత విషయంలో మాత్రం మేము ఏమీ లోటు చెయ్యం—అంటేకాదు, తెల్లదనంలో కూడా సూపర్ 777 ఉతికే పౌడర్ ఎంతో తెల్లగా ఉతుకుతుంది గనుక దీనితో బూ తేక మరే తెలుపనిచ్చే పదార్థం జాడే మన లేదు! ఇది మంచి నీళ్ళల్లోనూ, ఉప్పు నీళ్ళల్లోనూ కూడా సమర్థంగా ఉతుకుతుంది.



డెటర్జెంట్ ఉతికే పౌడర్
సూపర్ 777 ఉతికే పౌడర్ తయారుచేసేవారి సమర్పణ— భారతదేశంలో అత్యధికంగా అమ్ముబడుతున్న డెటర్జెంట్
Ahuja dm 2a/75 (ta)

5వ సంయుక్త వారం

జమున — చిత్రాజీ — జగపతి
హైదరాబాద్ — సికింద్రాబాద్ — విజయవాడ
రోజూ 2.30, 6.00 9.30

విజయవంతమైన 10వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

సుదర్శన్ 70ఎం.ఎం — పిక్చర్ ప్యాలెస్ — శ్రీనివాస్
ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్ — విజయవాడ — మచిలీపట్నం

విజయవంతమైన 6వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30
నటి: జీవితం పమర్పించు కేవలం ఆండ్ మురళి హాస్యస్ప

సినిమా వైభవం

వి. మురళి — దర్శకత్వం: పద్మనాభం

శాంతి — అజంతా — రామా
(శ్రీ, హైదరాబాద్) — సికింద్రాబాద్ — పటంగోడ
లక్ష్మీకళ

నేడే చూడండి — నేడే చూడండి
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30



ప్రభాత్ — జత — హ్యాపీడ్రీమ్ — కాకతీయ
హైదరాబాద్ — ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్ — సికింద్రాబాద్ — సికింద్రాబాద్

సుదర్శన్ 70 mm
ఎయిర్‌కండిషన్డ్
28 29,30 మరియు 1వ తేదీలలో
రోజూ ఉదయం 11.15 గంటలకు

శ్రీమంతుడు

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు — జమున

సంగం — ఎయిర్ కండిషన్డ్ సినిమా
హైదరాబాద్
25 29 30 తారీఖులు
రోజూ ఉదయం 11.00 గంటల కు

మిస్సమ్మ

శ్రీ నటి శ్రీ రామారావు — శ్రీ అక్కినేని నాగేశ్వరరావు — సావిత్రి — జమున, పద్మనాభం, రేలంగి, పి. రంగారావు, రేలంగి

నేడే చూడండి

అంజలి-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2.30 6.00 9.30
శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ పిక్చర్స్, రిలీజ్

నేడు 363వ రోజు
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

సంగం
ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్
అప్సర — ఉమా
పాడిపరిశ్రమ — పరకాలపేట

8వ సంయుక్త వారం
తమిళ వారం
అందరూ మంచివారే
(ఆస్కామన్ కలర్)

సుదర్శన్ — రాజేశ్వర్
35 ఎం.ఎం. — 8.30, 6.30, 9.30
2.45 6.15, 9.30
దుర్గాకళామందిర్ - వరంగల్
ధాన్యపమహాలక్ష్మి

ఆకాశవాణి
మంగళ వారం
29-4-1975

హైదరాబాద్ -ఎ

ప్రసారములు

ఉ॥ 6.00 వందేమాతరం 6.02 సుప్రభాతం 6.10 వార్తలు 6.15 భక్తి రంజని 6.45 పూజా పుష్పం 7.00 వార్తలు 7.15 సంగీత సుధ 7.30 ఎమ్మెస్ సుబ్బలక్ష్మి 7.40 పి. ఆదినారాయణ 7.50 వి. ఆదినారాయణ 8.00 వార్తలు 8.15 సంగీత సుధ 8.30 విజయవాడవారి భజన 9.00 వార్తలు 9.10 బాలల రంగం పూరక సినిమా సంగీతం

ప్రసారములు

మ॥ 12.00 సంగీత సుధ 12.20 సినిమా పాటలు 12.40 అర్థమంతం అర్థ క్రమం 1.00 విశ్వసీమ 1.25 తొలి పలుకు 1.30 వరికతాలి 1.50 అభినందన మాలిక 2.10 ఏకాంత సమాప్తి

ప్రసారములు

సా॥ 6.30 పి. సి. సీతారామయ్య, పిల్లల 6.05 వాయిదా పద్యాలు 6.10 బాలల 6.25 పి. 6.25 స్టూడియో పాటలు 6.30 గ్రామసీమలు 6.50 మహా మంచి 7.15 గ్రామసీమ రేడియోగోష్ఠి 7.40 పిల్లల సమాచారం 7.45 చదువుకున్న దరిద్రులు (విజయవాడ నుంచి) 8.00 వార్తలు 8.30 మీరు కోరిన పాటలు 9.15 వార్తా గోష్ఠి 9.45 పిల్లల్యాన్ 10.00 పి. 4. సీతారామయ్య 10.30 అభినందన మాలిక ఏకాంత సమాప్తి

హైదరాబాద్ -బి

ప్రసారములు

ఉ॥ 6.30 వందేమాతరం, సుప్రభాతం, భక్తి అర్థ క్రమ వివరణ 8.40 ఆకాశం అంతరాలు 9.00 వందలాల్ పోస్ట్ నరోడ 4.30 ప్రసార సమాప్తి

ప్రసారములు

మ॥ 1.45 కామ్యక్రమం 2.00 పిల్లల 2.20 పిల్లలకే 2.30 స్త్రీల అర్థ క్రమం (హిందీ) 3.00 ప్రసార సమాప్తి

ప్రసారములు

సా॥ 6.30 గిడుగు 6.40 బాలజీ 6.45 రేడియో కార్టూన్ 6.50 శాస్త్రీయ సంగీత 6.55 నేడు వార్తా పత్రికలలో 7.00 పండిత దర్శనం 8.30 కవితలు 9.30 కథ 10.30 ప్రసార సమాప్తి

ప్రసారములు

సా॥ 7.05 లలిత సంగీతం 7.20 ముఖాముఖి 7.30 చిత్రసీమ 7.50 విద్యార్థులకు 8.10 శాస్త్రీయ సంగీతం 8.25 పిల్లలకు

ప్రసారము 3

సా॥ 6.30 హిందుస్థానీ సంగీతం 6.45 చిత్రసీమ 6.10 సంగీత తరంగ 6.40 బతుకు-శిక్షణలో 8.60 పిల్లలకు 7.05 శాస్త్రీయ సంగీతం ఆర్. ఎస్. పిల్లల 7.50 జీవితాలు

వాచా స్నేహ - బాలుర సంఘం వార్షికోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 27

వాచా స్నేహ బాలుర సంఘం 10వ వార్షికోత్సవం మనలగా జరిపారు శ్రీ ఆర్. కరద్వాజ రేడియో అన్నయ్య ముఖ్య అతిథిగా వాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా జరిగిన వివిధ ఆటల పోటీలలో నెగ్గిన విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.

ప్రముఖ సినీ నటులు శ్రీమతి ఇళ్లెందుల సరస్వతీదేవి డాక్టర్ రంగా కృష్ణన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు విజ్ఞానాన్ని ఆర్జించడంతో పాటు విద్యా విషయాలలో బాలికలు ముందడుగు వేయాలని అన్నారు. పత్రికాలయం స్వాధీనపరిచిన నిర్ణయం శ్లాఘనీయమని యువకులను అభినందించారు.

అధ్యక్షత శ్రీ డి. శ్రీనివాసరావు ఉత్సవాలకు అధ్యక్షత వహించారు. ప్రస్తుత యుగపు బాలలయాలని గంధాలయాలను పద్మవిలాసగుణమహా సంఘంలోని దుర్భరాలాలను రూపుమాపాలని మన సంప్రదాయపు విలువలను కాపాడుకోవాలని అన్నారు.

ఆ తర్వాత సత్కారాలు సభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు 141వ రోజు
ఎలిగి నేడు సుప్రసిద్ధ చిత్రనిర్మాత నటసార్వభౌమ అక్కినేని నాగేశ్వరరావు తీసుకొనిన అరుదైన రచనలు

అంజలి-సికింద్రాబాద్
రోజూ ఉదయం 10.30 గంటలకు

నేడే చూడండి
కాశ్మీరు సి
ప్రేమ్ కహాని
(ఆస్కామన్ కలర్)

శశికపూర్ ముంతాజ్ రాజేష్‌ఖన్నా
వినోద్‌ఖన్నా
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
విజయంతి — సైకిలైన్
ఎయిర్‌కండిషన్డ్ — ఎయిర్‌కూల్డ్
అలకా — మీరా
శాలిబండ — ఎయిర్‌కూల్డ్
సంగీత
ఎయిర్‌కండిషన్డ్
8 ఆటలు 8.00, 6.15, 9.30
సింధీ సంస్కృతి పరిషత్ రిలీజ్

విజయవంతమైన 25వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 2.30 6.15, 9.30



రీగల్ — అమర్
హైదరాబాద్ — విజయవాడ

నేడే చూడండి
కోడెనాగు
(ఆస్కామన్ కలర్)
అలంకార్
సికింద్రాబాద్
రోజూ 2 ఆటలు 6.15, 9.30.
శ్రీ సినీనటి. ఆర్ పిక్చర్స్ రిలీజ్

24వ సంయుక్త వారం

డైరెక్టర్ - నారాయణగూడ
ఆటలు 2.30, 6.00, 9.30
శ్రీశోక్ - సికింద్రాబాద్ — నటరాజ్ - కరీంనగర్ — నటరాజ్ - మహబూబ్‌నగర్
బాస్కర్ - నిజామాబాద్ — అన్నపూర్ణ - వరంగల్
వి. వి. నటసార్వభౌమ ఎన్. టి. రంగారావు అంతిమ యాత్ర కలర్‌లో ప్రదర్శింపబడుతున్నది

1వ తేదీ గురువారం బ్రహ్మాండమైన విడుదల:
ఉదయం ఆటతో ప్రారంభం:
1వ తేదీ గురువారం నుండి - 5 తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు ఉ॥ 11.30, 2.30, 6.15, 9.30

సంగం — అప్సర — అంజలి
ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్ — జాతీయర్యాలు — సికింద్రాబాద్
లక్ష్మీ - వరంగల్ — అంజలి - ఖమ్మం — నేడే చూడండి: ప్రభాత్ - సికింద్రాబాద్

సుదర్శన్ 35 mm
ఎయిర్‌కండిషన్డ్
28 29,30, 1వ తేదీలలో
రోజూ ఉ॥ 11.15 గంటలకు

మోసగాళ్లకు మోసగాడు
(కలర్)
శ్రీ కృష్ణ, విజయనిర్మల.

శాంతి
ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్
రోజూ ఉదయం 11.00 గంటలకు

సత్రసాల
శ్రీ ఎన్. టి. రామారావు, కాంచన, పద్మనాభం, పి. రంగారావు
రేటు: 2.30 2.00, 1.50 1.00, 0.50
శ్రీలంక పత్రిక ఆంగ్ల 1.00, 0.50

హ్యాపీడ్రీమ్ టాకీస్
మొదటిమందిరాలు ఉ॥ 10.30 గం.
28, 29, 30 వరకు 1.5.75వ

బందిపోటు
సరికొత్త ఆర్టు
యన్. టి. రామారావు, కృష్ణకుమారి.

(R-5578)

నేడే చూడండి — నేడే చూడండి
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30.

బాలాజీ — అప్సర
సికింద్రాబాద్ — జాతీయర్యాలు

నౌకా పరిశ్రమకారులు సమావేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (పి.టి.ఐ)

నౌకాదళాలకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించే నిమిత్తం రేపటి నుండి కొన్ని రోజులపాటు నౌకాదళ అన్ని శాఖలవారి సమావేశం జరుగుతుంది.

నౌకాదళాల ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎన్. కోహిలీ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

హుజూరాబాద్ సమితి జీవధనసంఘం ఎన్నికలు

హుజూరాబాద్, ఏప్రిల్ 27

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం హుజూరాబాద్ సమితి జీవధన సంఘం ఎన్నికలు జరిపిన స్థానిక ప్రధాన పాఠశాల తరగతిలో జరిగాయి. సంఘ అధ్యక్షులుగా శ్రీ నరేంద్ర సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ రాజశేఖర్ ఎన్నికైనారు.

Published and Printed by K. K. Parthasarathy for Andhra Bhoomi Pvt. Ltd. at the Andhra Bhoomi Press, 16, Saifabad, Hyderabad. Editor: Kandukuri Veeresalingam